# కలికాలం

**–జి.యన్. వి. సత్యనారాయణ**

నా కళ్ళను నేనే నమ్మలేక పోతున్నాను. అసలు ఈ వీధే ఓ పోకిరీ వీధిలా కనిపిస్తోంది. బ్రేకుల్లేని కుర్రకారు ఇష్టారాజ్యం చేస్తున్నట్లుగా ఉంది.

యువతరం ఓ నవతరం. ఈ దేశానికి భావితరం...అంటూ దేశభక్తిగీతాలు రాసే వాళ్ళు తలదించుకోవాల్సిందే. ఆడది అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అన్నారు. కాని ఈ వీధిలో అది పగలే సాక్షాత్కరించడం లేదు. ఇక్కడ యువతరం వెర్రి పోకడ జడలు విప్పి పిచ్చిగా నాట్యం చేస్తోంది.

మానాన్నగారి బిజినెస్ పని మీద ఈ వూరు వచ్చాను.

ఎదురుగా -



వదలాలనిపించలేదు.

అతన్ని నేను అంచనా వేసుకున్నాను

ఫర్వాలేదు నా ఎక్స్‌ర్‌సైజు బాడీ సరిపోతుంది. నేను ఒక్కడ్నే అని ఆలోచించదల్చుకోలేదు.

భయం భయం గా వెనక్కి చూస్తూ నడుస్తోన్న ఆ అమ్మాయికి కొద్దిదూరంలో అతను... ఆ వెనకే నేను...

ఆ అమ్మాయి సందుమలుపు తిరిగింది ఓ సారి వెనక్కి చూస్తూ.

అదే సందులోకి ఫాలో అవుతున్న వాడిని చూసి రాస్కెల్ ఓ సారి ట్రీట్‌మెంట్ యిస్తేగానీ మరోసారి ఏ ఆడపిల్ల జోలికి పోడనుకుని నడక వేగం పెంచాను.

ఆ అమ్మాయి ఇంకో మలుపు తిరిగింది.

గబగబా నడిచి మలుపుతిరుగుతున్న అతని కాలర్ పట్టుకున్నాను.

"ఏయ్ మిస్టర్.. ఆ అమ్మాయి వెంట ఎందుకు పడుతున్నావ్ ?"

అతను కాలర్ విడిపించుకుంటున్నాడు. ఇబ్బందిగా చూస్తూ

"చెప్పు ఆడపిల్లలంటే ఆటలుగా ఉందా ?"

"ఏం చెయ్యమంటారు" ?

"అంటే " అడిగాను సూటిగా చూస్తూ

"ఇదంతా ఓ రౌడీవీధి .... అయితే వీళ్ళలో ఓ రోమియో నిజాయితీ ' ఉంది... ఎవరైనా ఓ అమ్మాయి వెనకాల ఒకళ్ళు వెంటపడితే.. ఆ అమ్మాయిని పెద్దగా పట్టించుకోరు... 'వాడున్నాడులే' అనుకుంటారు. ఆడవాళ్ళు ఈ వీధిలోకే రావడం కష్టం. ఏం చేస్తాం. అవసరం పడింది. రాక తప్పలేదు". చెప్తోంటే అతని కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

"నువ్వు చెప్తోంది నాకు సరిగ్గా అర్థం కాలేదు... ఇంతకూ నువ్వు–" కాలర్ విడుస్తూ అడిగాను సందిగ్ధంగా

"అతను నా అన్నయ్య" దగ్గరగా వచ్చి చెప్పిన ఆ అమ్మాయి మాటకు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను.

విషయం తర్వాత అర్థం అయింది.

❀ ❀ ❀